అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
బుధవారం 05 ఏప్రిల్ 2023

ఉప్పమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ -నకిరేకల్

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వీర్లపాటి నరసింహారావు మాతృమూర్తి ఉప్పమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం దశదినకర్మ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.
అదేవిధంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కూడా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఇరువురి వెంట ఆయా పార్టీ నాయకులు ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-మద్దిరాల



ఇటీవల వీచిన వడగండ్లు,ఈదురు గాలులతో పంటనష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం పంట నష్టం వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ జిల్లానాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రామారావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన అన్ని పంటలను వెంటనే పరిశీలించి ఎకరాకు రూ.50 వేల చొప్పున చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



పోటీ తత్వంతో చదివితే విజయం తథ్యం

- జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

పోటీతత్వంతో చదివితే విద్యార్థులను విజయం వరిస్తుందని, ఒక్క ఉద్యోగం ఉన్న కష్టపడి చదివితే ఆ ఉద్యోగం వారికే వస్తుందని జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కన్వీనర్ డాక్టర్ అక్కనపెల్లి మీనయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం సేవలు అభినందనీయమని కొనియాడారు. గతంలో కూడా ఈ విజ్ఞాన కేంద్రంలో కోచింగ్ తీసుకున్న అభ్యర్థులకు, గ్రంథాలయంలో చదువుకున్న అభ్యర్థులకు కూడా ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. ఇక్కడ చదివే విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు పొందితే ఎం వి ఎన్ ట్రస్ట్ తో పాటు కుటుంబ సభ్యులు కూడా సంతోషిస్తారని పేర్కొన్నారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాలు, కర్తవ్యాలకు అనుగుణంగా పనిచేస్తుందని వారి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం ఎకానమిక్స్ ఫోరం ఎంఏ అర్థశాస్త్రం లో కోచింగ్ తీసుకున్న వారణాసి కౌసల్య కుటుంబంలో అనారోగ్యానికి గురి కావడంతో వారి కుటుంబానికి ఎకానమిక్స్ ఫోరం ఆధ్వర్యంలోని చెక్కును జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి అందజేశారు. అనారోగ్యానికి గురైన వ్యక్తికి తగిన వైద్యం అందించేందుకు తనవంతుగా కూడా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవి ఎన్ ట్రస్ట్ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి పి. నర్సిరెడ్డి, ఎకానమిక్స్ ఫోరం కార్యదర్శి సుల్తానా, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన హంగులతో జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు

- నేడు మంత్రి చేతుల మీదుగా కాంస్య విగ్రహం ప్రారంభోత్సవం
- ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

భారత మాజీఉపప్రధాని, దళిత నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నూతన కాంస్య విగ్రహాన్ని నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో యథా స్థానంలో ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా నల్లగొండ పట్టణంలో జరుగుతున్న సుందరీకరణ పనులలో భాగంగా గతంలో ఉన్న విగ్రహాన్ని మార్పు చేసి నూతన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నేడు ఆయన జయంతి సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం పక్కనే ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని కూడా మంత్రి ప్రారంభించనున్నారు.

ప్రారంభోత్సవానికి అన్ని సిద్ధం చేయాలి....

నేడు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, తెలంగాణ తల్లి, విగ్రహాల వద్ద కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. మంగళవారం పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్, తెలంగాణ తల్లి, విగ్రహాల వద్ద చేసిన పనులను, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద పెయింటింగ్ పనులను మరోసారి సరిచూసుకోవాలని, కావలసిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. తెలంగాణ తల్లి విగ్రహం పక్కనే పేరుకుపోయిన మట్టి దిబ్బలను తొలగించాలని, ఎన్జీ కళాశాల కూడలిలో ని ప్రాంతాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఫౌంటెన్ ప్రారంభించడానికి కావలసిన నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, పేరుకుపోయిన రాళ్లు, మట్టిదిబ్బలను తొలగించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నిరాశ్రయుల భవనంలో మొక్కలు నాటాలని పేర్కొన్నారు. భాస్కర్ టాకీస్ కూడలిలో గల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు నాణ్యతతో కూడిన పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. కూడలి పరిసర ప్రాంతాలలో గుంతలుగా ఉన్న రోడ్లను సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈ లు అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్లు మూర్తుజా, శంకర్, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -కేతపల్లి

రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలపై అనేక పన్నుల భారాలను మోపుతుందన్నారు. దేశాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలు తమ మద్దతును తెలపాలని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశ ప్రజలందరికీ అందేలా చూసేందుకు కేసీఆర్ బీఆర్ఎస్ స్థాపించారని చెప్పారు. దేశ ప్రజలందరూ రైతు సంక్షేమ ఆశించే బీఆర్ఎస్ పార్టీ కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కేతపల్లి బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి నాయకులు బంటు మహేందర్ వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

- అభివృద్ధి చెందుతున్న తెలంగాణను అడ్డుకుంటున్న బీజేపీ
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివద్ధి చెందుతున్న తెలంగాణను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి మోడీ వైఖరిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణలో తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. తెలంగాణపై కేంద్రం కపట ప్రేమ కనబర్చుతుందన్నారు. బీఆర్ఎస్‌ను బలోపేతం చేయడానికి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివద్ధి చెందిందన్నారు. దేశం మొత్తం కేసీఆర్ వైపు చూస్తుందన్నారు. తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలు కావడం లేదన్నారు. వ్యవసాయరంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉచిత కరెంట్ వ్యవసాయానికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీజేపీ ప్రజాప్రతినిధులకు చేతనైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి తెలంగాణలో ప్రాజెక్టులు, విద్యాలయాలు ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వెన్నెపల్లి వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీలు గుత్తా ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి, పల్లె కల్యాణిరవికుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్లు వెన్‌రెడ్డి రాజు, తోకల చంద్రకళవెంకన్న, జెడ్పీటీసీలు వీరమల్ల భానుమతివెంకటేశ్‌గౌడ్, పాశం సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్లు చింతల దామోదర్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, యువజన విభాగం నాయకులు నారెడ్డి అభినందన్‌రెడ్డి, తొర్పునూరి నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



10వ తరగతి పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

10వ తరగతి పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు.పేపర్ లీకేజిని ఘటనపై మండలకేంద్రంలో ప్లకార్డులతో మంగళవారం నిరసన తెలియచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిరోజు వికారాబాద్ రెండవ రోజు వరంగల్ ఇలా వరుసగా పేపర్ లీక్ అవుతుంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.పేపర్ లీకులతో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. భవిష్యత్‌లో ఎవ్వరూ ఇలాంటి పనులు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోలి హుస్సేన్, నారాయణరెడ్డి, బెజ్జం నాగరాజు, రేవూరి సత్యం, కొండ ప్రశాంత్, చంద్రయ్య, పాండు, శ్రీను నరసయ్య, రాములు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు నిబంధనలను పాటించాలి

- పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ తుది రాతపరీక్షలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



- రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

త్వరలో జరుగనున్న తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ తుది రాత పరీక్షలకు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాచకొండ కమిషనర్ డీఎస్.చౌహాన్ అధికారులను ఆదేశించారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో పరీక్షా నిర్వాహకులు , నోడల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఏప్రిల్ 8, 9 తేదీల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ తుది రాత పరీక్షలు నిర్వహించడానికి తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్ణయించిందని, అభ్యర్థులకు హాల్ టికెట్ల జారీ ప్రక్రియ కూడా ప్రారంభమైందని తెలిపారు. పరీక్షా నిర్వహణ కేంద్రాలుగా ఎంపిక చేయబడ్డ కళాశాలలు నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కమిషనర్ సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. మహిళా అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులూ పడకుండా తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇన్విజిలేటర్ లకు అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు నమోదు చేసే విధానం మీద శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని, పరీక్ష రోజున ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి ప్రయాణ ఏర్పాట్లు సక్రమంగా చేసుకోవాలని సూచించారు. చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షల్లో మంచి ఫలితం సాధించి పోలిసు శాఖలో చేరి ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ సత్యనారాయణ, అదనపు డీసీపీ అడ్మిన్ నర్మద, అదనపు క్రైమ్ డీసీపీ శ్రీనివాస్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



పెరిగిన హమాలీరేట్లను తక్షణం అన్ని కొనుగోలు కేంద్రాల్లో అమలు చేయాలి

- కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలి తుమ్మల వీరారెడ్డి
- హమాలీ రేట్లను పెంచడం పట్ల హర్షం

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్

పెంచిన హమాలీరేట్లను తక్షణమే అన్ని కొనుగోలు కేంద్రాల్లో అమలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడకుండా కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మార్కెటింగ్, డీఆర్‌డీఏ సహకార, పౌర సరఫరాల శాఖ, సీఐటీయూ, ఇతర ట్రేడ్ యూనియన్ ల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఐకేపీ హమాలీ కార్మికులకు క్వింటాకు గతంలో ఉన్న రూ.34 రేట్లను 45 రూపాయలకు పెంచడంతోపాటు గ్రూప్ ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు నిర్ణయించారు. ఈ నిర్ణయం పట్ల తుమ్మల వీరారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రేట్లను పెంచడం పట్ల జిల్లా అధికారులకు, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో హమాలీ కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, టెంట్లు, కావాల్సిన ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పెండింగ్‌లో ఉన్న హమాలీ బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడీ శ్రీకాంత్, పౌరసరఫరాల డీఎం నాగేశ్వరరావు, అరుణ్, హమాలీ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.దేవేందర్ రెడ్డి టిఆర్ఎస్‌కేవీ నాయకులు గుర్రం వెంకటరెడ్డి, అచారి, రవీందర్, హమాలీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

పెంచిన మందుల ధరలను వెంటనే తగ్గించాలి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

పెంచిన మందు ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రీప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రావుల రవి మంగళవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరుస్తూనే ఉందని, తాజాగా 380 కి పైగా మందులపై 10 నుంచి 12.2 శాతం ధరలను పెంచి సామాన్య ప్రజలకు ఆరోగ్యం అందుబాటులోకి లేకుండా చేస్తుందని విమర్శించారు. పెంచిన ధరలతో ప్రజలకు ఆరోగ్యం అందని ద్రాక్షగా మారిందని ఆవేదన చెందారు. మందులపై జీఎస్టీ ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం మందులను పెంచడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఫార్మా కంపెనీల లాభాల కోసం సామాన్య ప్రజల నడ్డి విరవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ నెల 10వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జాతాలు నిర్వహించి ఉద్యమాలకు శ్రీకారం చుట్ట నున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ మందులు, వ్యాక్సిన్ కంపెనీలను పునరుద్ధరించాలని, జిడిపిలో 5 శాతం వైద్య ఆరోగ్య రంగానికి కేటాయించాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారంరైతు సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన ధర తగ్గించడం, తూకం అదనంగా వేయడం తదితర కారణాలతో దళారులు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఐకెపి కొనుగోలు కేంద్రాలు, సహకార సంఘాలకొనుగోలు కేంద్రాలు,మార్కెట్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలను నుండి ఏప్రిల్ మొదటి వారంలో పున ప్రారంభించాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా గోనె సంచుల కొరత లేకుండా ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని రైతులను మోసం చేసే కమిషన్ దారులు, దళారుల నుండిరైతులను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ నాయకులు అవిశెట్టి శంకరయ్య, చాపల మారయ్య అయిత రాజు నరసింహ, ఆరూరి శ్రీను, సాగర్ల మల్లేష్, కొండ వెంకన్న, గంజి మురళి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ధర్నా

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణపరిధిలోని తమ్మర గ్రామం ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారిపై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ రైతులు మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ యాసంగి పంట కోతలు ప్రారంభించి నేటికీ 15 రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు.తాము 16 రోజుల కింద కలెక్టర్‌కు,సంబంధిత అధికారులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలంటూ వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కమతం వెంకటేశ్వరరావు, తమ్మినేని బాబు,కనగాల కొండయ్య,గిరి, సుబ్బారావు, కిరణ్ రెడ్డి, కమతం పుల్లయ్య పాల్గొన్నారు.

ఐకేపీకేంద్రాలను వెంటనే తెరవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఐకేపీ కేంద్రాలను వెంటనే తెరవాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు దనావత్ సిద్దునాయక్ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయకట్టులో 1010 రకం ధాన్యం పెద్దగా పండించారని తెలిపారు. వరి పంట రైతులు కోసి ఆరబెట్టి అమ్మకానికి సిద్ధంగా ఉన్నారన్నారు.కొనుగోలుకేంద్రాలు లేకపోవడంతో కేంద్రాల వద్దనే ధాన్యం రాశుల వద్ద కాలమెళ్లదీస్తున్నారన్నారు.ముందస్తు ప్రణాళిక చేసుకోకపోవడం కారణంగా రైతులు ధాన్యం అమ్ముకునేందుకు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు డి.బాలునాయక్, డి.తరసింగ్ నాయక్, నాయకులు పవన్‌నాయక్, శివనాయక్, రామునాయక్, కిరణ్‌నాయక్, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.



పంటల పరిశీలన

నవతెలంగాణ- చండూరు

మండలంలోని లక్కినేనిగూడెం పరిధిలో అకాల వర్షాల ప్రభావానికి తెగుళ్లబారిన వరి పంటలను మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్ క్షేత్ర సందర్శన చేశారు. రైతులతో మాట్లాడుతూ వరి పంట ప్రస్తుతం పాలు పోసుకునే దశనుంచి గింజ గట్టి పడే దశలో ఉన్నదని ఇప్పుడు అకస్మాత్తుగా కురిసినటు వంటి వర్షాలకు మెడ విరుపు తెగులు, కాండం కుళ్ళు తెగులు ఉధృతి పెరిగే ఆస్కారం ఉందని దీనికి రైతులు మడులలో ఎక్కువగా నిలిచినటువంటి నీటిని బయటకు పంపివేయాలన్నారు. తెగులు కొద్దిగా గమనించి నట్లయితే టెభూకోనజోల్ం ట్రీఫ్లాక్సిస్ట్రోబిన్ 70-80శాతం ఎకరానికి పిచికారి చేసుకున్నట్లయితే ఈ మెడ విరుపు తెగులు అరికట్టవచ్చని తెలిపారు. పంట నష్టం నిబంధనల మేరకు ఉన్నట్లయితే పై అధికారులకు నివేదిస్తామని రైతులు అధైర్యపడ వద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కళ్లెం సురేందర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి , కారింగు బిక్షం రైతులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ



నవతెలంగాణ-మోతె

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ వ్యవసాయకార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు.శనివారం సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో జీపు ప్రచారజాతా మండలపరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు, సిరికొండ, రావిపహాడ్ గ్రామాలలో కొనసాగింది.ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తాను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయిందన్నారు. ఏడాదికి కోటి ఉద్యోగాలు, ప్రయివేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టిందన్నారు. నల్లధనం వెలికితీసే పేరుతో నోట్లను రద్దుచేసిన బీజేపీ ప్రభుత్వం అంతకంటే పెద్దనోట్లను ముద్రించి అవినీతికి పెద్దఎత్తున తెరలేపిందన్నారు.ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు యత్నిస్తుందన్నారు.లేబర్ చట్టాల పేరుతో కార్మిక వర్గం సాధించుకున్న అనేక హక్కులను కాలరాసే విధంగా పార్లమెంట్‌లో చట్టాలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మీ, కిన్నెర పోతయ్య, గుంటగాని ఏసు ,చిట్యాల రవిచంద్రాచారి, మహేష్ పాల్గొన్నారు.



సమాజ సేవ చేసే దృక్పథం ఉండాలి

నవతెలంగాణ-దేవరకొండ

యువతకు చదువుతోపాటు సమాజ సేవ చేసే దృక్పథం కూడా ఉండాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టరు మద్దిలేటి అన్నారు.మంగళవారం మండలంలోని మైనంపల్లి గ్రామంలో తెలంగాణ గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును ఆయన సందర్శించి మాట్లాడారు.అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామల, ప్రోగ్రాం అధికారి భావన లక్ష్మి, సునీత రాణి, విజయలక్ష్మి, ఎంపీటీసీ కొర్ర గౌతమి రామ్‌సింగ్‌నాయక్ ,సర్పంచ్ వత్యదీప్లానాయక్, ఉపసర్పంచ్ వెంకట్, వార్డు సభ్యులు బాలాజీ, గణేష్, పంచాయతీ కార్యదర్శి హరిత, ఏఎన్ఎం విద్యావతి ,అంగన్వాడి టీచర్ కమలమ్మ, కళమ్మ, ఆశా వర్కర్లు ధనమ్మ, అలివేలు, వెంకటమ్మ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-పెద్దవూర

కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సినిమా హీరో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలకేంద్రంలో వేసవి తాపాన్ని తీర్చుటకు తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు.అదేవిధంగా పెద్దవూర యూత్‌కు రూ.15 వేల విలువైన క్రికెట్ కిట్లును అందజేశారు.గుర్రంపూడ్ మండలం కొప్పోలు గ్రామంలో దేవాలయం అభివృద్ధి కోసం ఫౌండేషన్ నుంచి రూ.లక్ష విరాళంగా ఇచ్చామన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై నిర్వాహకులకు శిక్షణా కార్యక్రమం

- రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



యాసంగి 2022 -23 సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకై ఐకెపిపి. ఏసిఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 278 కొనుగోలు కేంద్రాల నిర్వాపకులకు, సిబ్బందికి మంగళ వారం కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యాసంగి 2022 - 23 లో 5,56,803 ఎకరాల్లో వరి సాగు చేయగా 13,72,971 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు వివరించగా ఇందులో 6,72,971 మెట్రిక్ టన్నులు మిల్లర్ లు,ట్రేడర్ లు సన్న రకం ధాన్యం కొనుగోలు,స్థానిక వినియోగంకు పోగా 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల కు వస్తున్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.2021-22 యాసంగి లో 3,27,654 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరణ చేసినట్లు, ఈ సీజన్ లో ధాన్యం ఎక్కువ మొత్తం లో కొనుగోళ్ళ కు వస్తున్నందున తగిన విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని మౌలిక వసతులు ,గన్ని లు, టార్పాలిన్‌లు, తేమ యంత్రాలు,తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని,కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని, తూకంలో ఎలాంటి తేడా లేకుండా చూడాలని అన్నారు. గత యాసంగి, వానా కాలం సీజన్ ల కొనుగోళ్ళ లో ఎదురైన అనుభవాలను దృష్టి లో వుంచుకొని ఈసారి కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా కొనుగోలు కేంద్రాలు సక్రమంగా,ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని కోరారు. అన్నీ రైస్ మిల్లు లు పూర్తి సామర్థ్యం తో మిల్లింగ్ ,సేకరణ లో పాల్గొనాలని అన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల లో నియమించాలని,ధాన్యం తేమ శాతం వ్యవసాయ విస్తరణ అధికారులు పరీక్షించాలని అన్నారు.మండల ప్రత్యేక అధికారులు మండలం లోధాన్యం కొనుగోలు రైతుల మద్దతు ధర లభించేలా నియమించి నట్లు,డివిజన్ స్థాయి లో అర్డీ ఓలు డివిజన్ సూపర్‌వైజర్లుగా,మండలం స్థాయి నూ సూపర్‌వైజర్ అధికారులుగా సీనియర్ అధికారులు మానిటర్ చేస్తారని తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల డి.యం నాగేశ్వర రావు,జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత,జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీ కాంత్,రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ పనులను ఆపేయండి

- యాజమాన్యాన్ని ఆదేశించిన ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్

నవ తెలంగాణ -చండూరు



గట్టుపల మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కంపెనీ యాజమాన్యానికి మంగళవారం చౌటుప్పల లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. ఫార్మా వ్యతిరేక అఖిలపక్ష కమిటీ నాయకులు చౌటుప్పల్‌లో ఎమ్మెల్యే ని కలిసిన సందర్భంగా ప్రభుత్వం ద్వారా ఐటి శాఖ మాత్యులు కేటీఆర్ అడిగిన వెంటనే ఆదేశాలు కలెక్టర్ ద్వారా ఇప్పించామని గుర్తు చేశారు. యాజమాన్యం కోర్టు ద్వారా స్టే తీసుకొని పనులు చేయిస్తున్నందున పనులను ఆపించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా కంపెనీ యజమాని జక్కర్తి యాదయ్య తో చరవాణిలో ఎమ్మెల్యే మాట్లాడి కంపెనీ నిర్మాణ పనులు ఆపాలని ఆదేశించారు. ప్రజలకు వ్యతిరేకమైన పనులు చేసి ప్రజా ఆగ్రహానికి గురికావొద్దన్నారు. ఇక్కడ పనులు ఆపితే ముచ్చర్ల లో కంపెనీ కి కావలసిన ఏర్పాట్లు మంత్రి తో మాట్లాడి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కమిటీ నాయకులు బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, వెల్మకన్నె సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ చపాల మరయ్య , కంప దుర్గయ్య ,కర్నాటి మల్లేశం, బిమగని మల్లేశం, పున్న కిషోర్ ,రాపోలు సతయ్య, పెట్టుగళ్ళ ఆంజయ్య, రమేష్ ,రాజు, రాములు ,నర్సింహ, శంకర్, కృష్ణ, సతయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై కలిసి పోరాటం



- టీపీసీసీ ప్రతినిధి దుబ్బాక నరసింహ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఆలస్యం కావడంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు రైస్ మిల్లర్లకు అమ్ముకొని నష్టపోయే ప్రమాదం ఉందని అందువల్ల వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టీపీసీసీ ప్రతినిధి దుబ్బాక నరసింహ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైతుకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్ ఏవో మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం 10వ తేదీలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంత వెంకటయ్య, అల్లి సుభాష్ యాదవ్, జాన్ రెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, ఆదిమల్ల శంకర్, సూరెడ్డి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- ఎంపీపీ పెరుమాలళ శేఖర్
- సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ- కేతపల్లి

ప్రస్తుత వేసవి సీజన్లో మండలంలోని వివిధ గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ పెరుమాళ శేఖర్ అధికారులను కోరారు. కేతేపల్లి మండల సర్వసభ్య సమావేశం మంగళవారం సాదాసీదాగా జరిగింది. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంచినీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం జరగకుండా చూడాలని అన్నారు.ప్రస్తుతం కరోనా కేసులు తిరుగుతున్న సమాజం నేపథ్యంలో ప్రజలకు తగిన జాగ్రత్తలు పాటించవలసిందిగా ,అందుకు అవసరమైన చర్యలు మండల వైద్యాధికారి చేపట్టాలని కోరారు. గ్రామాల్లోని విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే తక్షణం పరిష్కరించాలని చెప్పారు. ప్రస్తుత వరి కోతల సీజన్లో రైతులకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచి గిట్టుబాటు ధర కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని చెప్పారు. ఎంపీపీ పెరమల శేఖర్ అధ్యక్షత వహించిన సమావేశంలో తహసీల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ సింగిల్ విండో చైర్మెన్ బోళ్ల వెంకట్‌రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ



నియోజకవర్గంలోని గ్రామాలలో విద్యుత్ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం విడాలని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్తు అధికారుల పనితీరు మార్చుకోవాలని అధికారులపై ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు.గ్రామాలలో సమస్యలను పరిష్కారం చేయాలని ఆదేశించారు. తండాలలో త్రీఫేస్ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వం విద్యుత్ రంగానికి అధిక ప్రాధాన్యాత ఇస్తుందన్నారు. రైతులకు 24 గంటలు నాణ్యమైన కరెంటు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.ఈ సమావేశంలో ఎంపీపీలు మాధవరం సునీత జనార్దన్‌రావు, వంగాల ప్రతాపరెడ్డి, జెడ్పీటీసీలు మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రమావతి దస్రు,చంద్రశేఖర్‌రెడ్డి, నాయకుడు ముత్యాల సర్వయ్య, రాజినేని వెంకటేశ్వరరావు, వల్లపురెడ్డి, కేసాని లింగారెడ్డి, వైస్ఎంపీపీ చింతపల్లి సుభాష్, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి,యుగంధర్‌రెడ్డి, మునగాల అంజిరెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



చండూరు:అకాల వర్షాల నికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం చండూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సోమవారం, మంగళవారం కురిసిన వర్షాలకు చిట్యాల,చండూరు, కనగల్, మునుగోడు, మర్రిగూడెం, గట్టుప్పల మండలాలలో కాకుండావివిధ గ్రామాల్లో గాలి వాన, రాళ్ల వర్షాలకు వివిధ పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయన్నారు. వ్యవసాయ అధికారులుగ్రామాల వారిగా పంట నష్టాన్ని నిష్పక్షపాతంగా అంచనావేసి,ఎకరానికి 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాలలోరోడ్ల వెంట విపరీతంగా వచ్చిన గాలికి చెట్లు విరిగి, కరెంటు స్తంభాలు విరిగి, విద్యుత్ వేర్లు తెగి విద్యుత్‌కు అంతరాయం కలిగిందన్నారు. గాలి రాళ్ల వర్షాలకు గ్రామాల్లో ఉన్న పశు వుల కొట్టాలు, పూరి గుడిసెలు, గాలికి లేచి ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు.వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని, ఇల్లు కూలిపోయిన పేద వాళ్ళందరికీ ప్రభుత్వం గృహ వసతి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ్య గౌడ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు చిట్టి మల్ల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నల్గొండ పట్టణం దేవరకొండ రోడ్ లో చైతన్య హైస్కూల్ లో,కనగల్ మండలం టీఎస్‌మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. తాగు నీరు,టాయిలెట్ లు,విద్యుత్, పర్నిచర్ ఇతర సౌకర్యాల వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఇన్విజిలేటర్‌లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. కట్టంగూర్ మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,సందీప్ పాఠశాల లో ఏర్పాటు పదవతరగతి పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేములపల్లి మండల కేంద్రం లో మోడల్ స్కూల్ లో, తిప్పర్తి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు వుండేలా చూడాలని ఆదేశించారు.

చదువుతోపాటు నీతి విలువలు నేర్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులకు చదువుతో పాటు నీతి విలువలను నేర్పించాలని డీఎస్పీ వెంకటగిరి కోరారు.మంగళవారం పట్టణంలోని బంగారుగడ్డలో గల క్రైరళి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు రాసిన లుసిడా చేతిరాత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల చూస్తుంటే నా చిన్నతనం చదువుకున్న పాఠశాల జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయన్నారు. విద్యార్థుల చేతి రాత చాలా అందంగా ఉందన్నారు.చేతిరాత అందంగా ఉన్నట్లయితే పేపర్ ప్రజెంటేషన్, పరీక్షలలో మార్కులు పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుంద న్నారు.లూసీడా చేతివాత నేర్పించిన బ్రహ్మంను డీఎస్పీ వెంకటగిరి, టూ టౌన్ సీఐ నర్సింహారావు ప్రత్యేకంగా అభినందించడంతో పాటు శాలువాతో సత్కరించారు. అలాగే డాక్టర్ మునీర్, కౌన్సిలర్ బాలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఈ పాఠశాల వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, పాఠశాలలోని విద్యార్థులందరూ కూడా బాగా చదువుతారన్నారు.అంకితభావంతో పనిచేసే టీచర్లు ఉన్నారన్నారు.అనంతరం అందమైన చేతిరాత రాసిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అహ్మద్, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, రాజేష్, రేణుక, భాష, మంజుల, రేష్మ, రాహుల్, విజయలక్ష్మీ, యూ.ఝాన్సీ, ప్రణీత, సబియా ఆఫ్రిన్, నాగలక్ష్మి, లావణ్య, నవీన, టి.ఝాన్సీ, రహీమున్నీసా, సంధ్య, రమాదేవి, ఆఫ్రిన్, మానస, ఇశ్రాత్, నజీర విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మాజీ మావోయిస్టు నేత గజ్జల



- ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ మిర్యాలగూడ

చదువుకుంటానని ఇంటి నుంచి వెళ్లిన మండలంలోని సుబ్బారెడ్డి గూడెం గ్రామానికి చెందిన గజ్జల సత్యంరెడ్డి 43 ఏండ్లు అజ్ఞాతంలో గడిపి చివరికి ఇంటికి చేరిన విషయం తెలిసిందే. మంగళవారం విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డిని కలిశానని సత్యంరెడ్డి తెలిపారు.లొంగిపోయిన మావోయిస్టులకు పునరావసం కింద కల్పించే సౌకర్యాలను తనకు కల్పించాలని కోరినట్లు తెలిపారు.స్పందించిన మంత్రి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఎమ్మెల్యే భాస్కరరావుతో కలిసి గ్రేహౌండ్స్ డీజీపీ ప్రభాకర్‌రావును కలిసినట్లు తెలిపారు.ఇకమీదట కుటుంబంతో కలిసి జీవిస్తానని తనను జనజీవన స్రవంతిలో కలిసినట్టు గుర్తించాలని కోరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం నుండి జోగు రమేశ్ బహిష్కరణ

నవతెలంగాణ-పెద్దవూర

బీసీ విద్యార్థి సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ నిర్మాణం భాద్యతల నుండి జోగు రమేష్‌ను తొలగిస్తున్నట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిది రేపాకుల ఆంజనేయులు యాదవ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.జోగు రమేష్ బీసీ సంఘాన్ని విచ్చినం చేసే కుట్ర చేస్తున్నారని తెలిపారు.సంఘం నిర్మాణ వ్యతిరేక ప్రవర్తన కలిగి పనిచేస్తున్నారని ఆరోపించారు.సంఘం నిర్మాణాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నాడన్న కారణంతో తొలగిస్తున్నట్లు తెలిపారు.నేటి నుండి బీసీ సంఘంతో జోగు రమేష్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు.

పదో తరగతి పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పదవ తరగతి పరీక్షలు మండల వ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో మంగళ వారం రెండో రోజు హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 751 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 749 విద్యార్థులు హాజరైనట్టు మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నార్కట్ పల్లి 200 మంది విద్యార్థులు ఎస్పిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 230 మంది విద్యార్థులకు గాను228 మంది, విద్యార్థులు హాజరయ్యారు శ్రీ చైతన్య నార్కట్ పల్లి లో 139, అమ్మన బోలు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో82, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణవెల్లంలలో 100 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.

మిర్యాలగూడలో పొద్దుగాల చోరీ..!

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం పొద్దుగాల చోరీ జరిగింది.సిగరెట్ కోసం వచ్చిన వ్యక్తులు... కిరాణా షాప్ ఓనర్ అయిన మహిళ మెడలో నుంచి బంగారు చైన్ లాక్కొని బైక్ పై పరారయ్యారు.అయితే సదరు చైన్‌స్నాచర్లు మూడు రోజులుగా ఆ షాపు వద్దకు కూల్ డ్రింక్స్... సిగరెట్ల కొనుగోలు సాకుతో వస్తూ... రెక్కీ చేసి మరీ చైన్‌స్నాచింగ్‌కు పాల్పడినట్లు బాధిత మహిళ తెలిపింది.వివరాల్లోకి వెళితే... మిర్యాలగూడ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో లక్ష్మి అనే మహిళ కిరాణా షాపు నిర్వహిస్తుండగా మంగళవారం ఉదయం సుమారు తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు బైక్‌పై షాపు వద్దకు వచ్చి... సిగరెట్ కావాలని అడగగా... సిగరెట్ తెచ్చేందుకుగాను షాపులోకి వెళ్తున్న లక్ష్మి మెడలో నుంచి ఒక వ్యక్తి బంగారు పుస్తెలతాడు లాక్కొని బైక్ పై పరారైనట్లు తెలిపారు. చైన్ స్నాచింగ్ కి పాల్పడిన సదరు వ్యక్తులు మూడు రోజులుగా షాపు వద్దకు వచ్చినట్లు బాధిత మహిళ పోలీసులకు తెలిపారు. లావుగా ఉన్న వ్యక్తి తన బంగారు చైన్ చోరీ చేసి మరో ఇద్దరితో కలిసి బైక్ పై పరారైనట్లు తెలిపారు. చోరీ జరిగిన ప్రాంతానికి మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, టూ టౌన్ సీఐ నరసింహులు చేరుకొని బాధితురాలు లక్ష్మీ నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

నవ తెలంగాణ -నార్కట్‌పల్లి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతిని మహాత్మా గాంధీ యూనివర్సిటీ నీలగిరి హాస్టల్లో , ఎస్ఎఫ్ఐ మహాత్మ గాంధీ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించారు . ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొమురయ్య తొలి అమరుడన్నారు. ఆయన ఆశయసాధనకు అందరూ పాటుపడాలన్నారు.న్నరు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ నాయకులు డేగ మల్లేశం, ఫ్రేమ్ లింగరాజు, హరిదాస్, వినీత్ శ్రీకాంత్, గోపి, రవీందర్, సందీప్, రాజు, వెంకటేష్ దేవేందర్, కుశాల్ దిలీప్ వర్మ శేఖర్ అశోక్ నరేష్ సాయి కిరణ్ బాలు విగ్నేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ

నవతెలంగాణ- నకిరేకల్



రోడ్ల వెంబడి ఉండే చిరు వ్యాపారులకు బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన గొడుగు లను ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మెన్ గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రతినిత్యం ఎండలో పొద్దస్తమానం కష్టపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులకు గొడుగులను అందజేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. చిరు వ్యాపారులకు ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి జి ఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

పని చేయలేని అధికారులు ఉంటే ట్రాన్స్‌ఫర్ పెట్టుకోండి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి




పని చేయలేని అధికారులు ఉంటే ట్రాన్స్‌ఫర్ పెట్టుకోవాలని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. అడవిదేవులపల్లి మండలకేంద్రంలోని రైతువేదికలో మంగళవారం నిర్వహించిన సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడారు.పనిచేయలేని అధికారులు ఉంటే నా నియోజకవర్గ నుండి ట్రాన్స్ఫర్ పెట్టుకోవాలన్నారు. వేసవికాలంలో మండల ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు.విద్యుత్ కోతల్లేకుండా చూడాలన్నారు.మండలంలోని ఫారెస్ట్ భూములు మరియు ప్రభుత్వ భూములు సర్వేను త్వరగా పూర్తి చేసి నివేదిక అందించాలని కోరారు.అడవిదేవులపల్లి నుండి బాల్నేపల్లి, ఉల్సా పాలెం నుండి తాటిచెట్టుతండా, ఉల్సాపాలెం నుండి బంగారుగడ్డతండా రోడ్లు, బంగారుకుంటతండా నుండి చింతచెట్టుతండా రోడ్లు సుమారు రూ.9.72 కోట్లు మంజూరయ్యాయన్నారు.ఈరోడ్లను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామన్నారు.ఈ సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ బాలాజీనాయక్,జెడ్పీటీసీ సేవానాయక్,వైస్ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరి, గోపినాథ్,మండల వివిధ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వభూమిని అమ్మినివారిపై చర్య తీసుకోవాలని వినతి



నవతెలంగాణ-దేవరకొండ

చందంపేట మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 437/2 లో ఉన్న ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం, అక్రమ అమ్మకాలపై చర్య తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ గోపిరాంకు వినతిపత్రం అందజేశారు.1992లో గ్రామ శివారులో సర్వేనెంబర్ 437/2 లో ఉన్న సుమారు 5.24 ఎకరాల భూమిని అప్పట్లో ప్రభుత్వమే ప్లాట్లు చేసి గ్రామానికి చెందిన పేదవారిని గుర్తించి ఇల్లు నిర్మించుకునేందుకు పంపిణీ చేసిందన్నారు.కానీ పట్టాలు ఇవ్వలేదన్నారు. దీన్ని అవకాశంగా భావించిన గ్రామానికి చెందిన కొందరు దొంగ పట్టాలతో ప్రభుత్వ భూములను అనాధికారికంగా అమ్ముకుంటున్నారన్నారు.రెవెన్యూ రికార్డును పరిశీలించి నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయడంతో పాటు అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో మసారం పెద్దయ్య, శ్రీనయ్య ఉన్నారు.



అధ్యక్షునిగా టేకులపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-సూర్యాపేట

అడ్వకేట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటీవ్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది టేకులపల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇటీవల జిల్లాకేంద్రంలో జరిగిన సమావేశంలో సభ్యుల సమక్షంలో 2023-24 కార్యవర్గానికి ఎంపికయ్యారు.ఉపాధ్యక్షులుగా ఎంఎస్ వరప్రసాదరావు, ప్రధానకార్యదర్శిగా ఏడిండ్ల అశోక్, సహాయ కార్యదర్శిగా కారింగుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా పత్తిపాక శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా నాతి సవీందర్ కుమార్, గోండ్రాల అశోక్, సీనపల్లి సోమేశ్వర్, దండ వెంకట్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



పీఏసీఎస్‌లో ఎరువుల నిల్వలు తనిఖీ

నవతెలంగాణ-చిలుకూరు

మండలకేంద్రంలోని పీఏసీఎస్‌లో ఎరువుల నిల్వల తనిఖీని మంగళవారం కో-ఆపరేటివ్ అధికారి సీహెచ్.అంబేద్కర్ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు పీఏసీఎస్ గోదామును తనిఖీ చేస్తూ అక్కడ ఉన్న ఫర్టిలైజర్స్ సంబంధించిన ముగింపు నిల్వలను ,ఈపాస్ మిషన్ ద్వారా ఉన్న నిల్వను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సీఈవో చిలువేరు లక్ష్మీనారాయణ,సిబ్బంది కొండా నాగరాజు, గండేల పుల్లయ్య, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని కల్లూరు ఆవాస గ్రామం,లాల్‌లక్ష్మీపురంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో ఎస్‌డీఎఫ్ గ్రాంట్ నుండి 5 లక్షల రూపాయల నిధులతో నిర్మించే సీసీరోడ్డు నిర్మాణపనులను జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య,బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు చేతుల మీదుగా మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మెన్‌అనంతు శ్రీనివాస్, సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, ఎంపీటీసీ నందిపాటి నాగవేణి గురువయ్య,పంచాయతీ కార్యదర్శి పద్మ,బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు బుడిగె నాగరాజు,యూత్ నాయకులు అనంతు రాంబాబు, బుడిగె సతీష్,ఉప్పెల్లిరవి, యడవెల్లి నరేష్,అనంతునాగరాజు,పోకల్కర్ వినోద్, అనంతు రవి,పర్వతం లచ్చయ్య,పర్వతం చంద్రగిరి, బానాల రాంబాబు,శెనగాని సైదులు,అనంతు గోపి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కేవీ వర్కింగ్ అధ్యక్షుడిగా పోతరాజు రమేశ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడిగా ఎస్పీడీసీఎల్ హుజూర్‌నగర్ డివిజన్ ఉద్యోగి పోతరాజు రమేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారువిద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు జాన్సన్,కోడూరు ప్రకాష్ ఆధ్వర్యంలో మెంట్ కాంపౌండ్‌లో జరిగిన సమావేశంలో ఎస్పీడీసీఎల్ డిస్కం అధ్యక్ష కార్యదర్శులు యూసఫ్,కరెంట్‌రావు, వర్కింగ్ అధ్యక్షుడు అబ్బాస్‌అలీ, ఎన్‌పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్, వజీర్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి పిన్నెల్లి మల్లికార్జున్ ,జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, డివిజన్ కార్యదర్శి తోట శ్రీనివాస్,హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి పాల్గొన్నారు.



హామీలు అమలు చేయడం లేదు

నవతెలంగాణ-కోదాడరూరల్

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు హామీలు ఇస్తున్నారు కానీ అమలు చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి ఆరోపించారు.మంగళవారం కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు బాల్దూరి సుధాకర్‌రావు ఆధ్వర్యంలో స్థానిక 30వ వార్డులో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా, పార్టీ జెండా ఎగరవేశారు.గడపగడపకు కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన బీఆర్ఎస్‌లకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజలు విసుగు చెందారన్నారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో విశేష స్పందన వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పాలూరి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి, తోట శ్రీను,చామర్తి బ్రహ్మం,యాకోబు, ఖాజాగౌడ్, పిడతల శ్రీను, సైదుబాబు, గట్ల గౌతం,ఏసు,నంపెట రవి,పి.వెంకటేశ్, కె.ప్రవీణ్, భాగ్యరాజు పాల్గొన్నారు.



షీ టీమ్‌పై విద్యార్థులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-అర్వపల్లి

స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్స్ గురించి, సైబర్ నేరాలపై అవగాహన, మానవ అక్రమ రవాణా గురించి, మహిళలు, పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.షీ టీం ఏఎస్ఐ పాండునాయక్, షీ టీం సిబ్బంది జాఫర్, మల్లారెడ్డి,కానిస్టేబుల్ శివరాం, షీటీంమహిళా కానిస్టేబుల్ సాయిజ్యోతి, పోలీస్‌స్టేషన్ సిబ్బంది,కానిస్టేబుల్ సురేష్, రమణ, కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి.శిరీన్, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య,గోపయ్య,చారి, నాగార్జున,కృష్ణ, గురులింగం పాల్గొన్నారు.

బంగారమ్మ లేని లోటు తీరనిది

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని 23వ, వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య అత్తమ్మ వల్దాస్ బంగారమ్మ లేని లోటు తీరనిదని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ అన్నారు.బీఆర్ఎస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ మాతృమూర్తి బంగారమ్మ మృతి పట్ల మంగళవారం స్థానిక 23 వ వార్డులోని నివాసంలో పార్థివదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆమె సంతాపం వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, 25వ వార్డు కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశ,మాజీ కౌన్సిలర్లు ఆకుల లవకుశ, జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, నాయకులు చక్రహరి నాగరాజు, చల్లా లక్ష్మీకాంత్, ట్రైసన్ శ్రీనివాస్, రాచకొండ కృష్ణ, మోత్కూరి సందీప్, ఎల్గూరి రాంమూర్తి, బహురోజు నాగేశ్వరాచారి, గుండగాని నర్సయ్య ఉన్నారు.



ఆరోగ్యమహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రాష్ట్రం ప్రభుత్వం ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళాకేంద్రాలను జిల్లాలోని మహిళందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాకేంద్రంలోని కుడకుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్, మెప్మా మహిళా ఉద్యోగులు, సిబ్బంది సుమారు 60 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారని, దీని కొరకు అన్ని ఏర్పాట్లు ఆరోగ్య శాఖ చేసిందన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాల్లో మహిళలకు 8 విభాగాల్లో పరీక్షలు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ కోటాచలం, మెప్మాపీడీ రమేష్‌నాయక్,డాక్టర్ అనిశా, డాక్టర్ రమ్య, డాక్టర్ నాజ్యా ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలో మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ,నాగారం మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లతో కూడిన బదిలీలను చేపట్టాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, సర్వీస్ రూల్స్ ప్రకటించాలని కోరారు.అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో దీర్ఘకాలంగా పనిచేయుచున్న ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని కోరారు. కేజీబీవీ పాఠశాలలో మౌలిక వసతులను పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి సున్నపోజు సోమయ్య, నాగారం మండల శాఖ అధ్యక్షులు ఆర్.యాదయ్య, తిరుమలగిరి మండల శాఖ ప్రధానకార్యదర్శి వీఎల్ఎన్ చార్యులు, నాగారం మండల శాఖ ప్రధానకార్యదర్శి బొజ్జ నాగయ్య, తెలంగాణ మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, సీనియర్ నాయకులు సంజీవ్‌కుమార్, పి.నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బి.నర్సయ్య, డి.రాంరెడ్డి, కృష్ణమూర్తి, బొజ్జ అంజయ్య, కాటివెంకటయ్య, ఎస్.వెంకటరెడ్డి, వీరునాయక్, మహేష్, ఆర్.శ్రీనివాస్,ఎస్‌కె.రహీం, రవిబాబు,హుస్సేన్, ఉపేందర్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగుతో పేదల జీవితాల్లో నూతన వెలుగులు

నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం స్థానిక 43వ వార్డులోని సూర్యాపేట పబ్లిక్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.అంధత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు.పెద్ద ఆస్పత్రులకు వెళ్లి కంటిపరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు కంటివెలుగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్ నామ అరుణప్రవీణ్,బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ కరాటి, కరుణ, మెప్మా పీడీ రమేష్‌నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,జనార్దన్‌రెడ్డి, కంటివెలుగు టీం తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలో మంగళవారం పదవ తరగతి పరీక్ష రెండవ రోజు ప్రశాంతంగా జరిగింది.మండలంలోని చివ్వెంల పరీక్షాకేంద్రాన్ని డీఈఓ అశోక్, సీపీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రంగారావు సందర్శించారు.తిరుమలగిరి పాఠశాలను సీపీఓ వెంకటేశ్వర్లు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు రాసేందుకు చివ్వెంల 280, తిరుమలగిరి 129 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.రెండు పరీక్షాకేంద్రాలోని విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా సమయానికంటే ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు.వారికి కేటాయించిన గదులను హాల్ టికెట్ల వారీగా నోటీస్ బోర్డులపై అంటించారు. విద్యార్థులు గుమికూడి వెతుకులాడుకున్నారు.పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షాకేంద్రాల ద్వారాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.విద్యార్థులు, వారు తల్లిదండ్రులతో పరీక్షాకేంద్రాల వద్ద సందడి కనిపించింది.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై విష్ణు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెన్‌పహాడ్ :మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ఎంపీపీఎస్ పాఠశాల్లో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాల్లో రెండవ రోజు హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది.ఈ సందర్భంగా పరీక్షాకేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.రెండు కేంద్రాల్లో 289 మంది విద్యార్థులు 100 శాతం హాజరైనట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు.పరీక్షాకేంద్రాలను రాష్ట్ర అబ్జర్వర్ రమణకుమార్,ఫ్లయింగ్‌స్క్వాడ్ యర్రంశెట్టి రాంబాబు, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ రెండు సెంటర్లను పరిశీలించారు.

వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అధికారులను ఆదేశించారు.మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి వారు అధ్యక్షత వహించి మాట్లాడారు.మండలంలో మిషన్ భగీరథ పైపుల కోసం మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి నిధులతో రూ.18.50లక్షలు మంజూరుచేశామన్నారు.మండలంలో జెడ్పీ పాఠశాలలకు కోటి రూపాయలతో ఫర్నీచర్‌ను కొనుగోలు చేశామన్నారు.గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.అనంతరం జిల్లాలో ఉత్తమపంచాయతీ అవార్డులు పొందిన వివిధ గ్రామాల సర్పంచులను, కార్యదర్శులను శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ గోపి, ఏపీఎం అజయ్, ఏపీఓ రవి, ఎంపీఓ చెరుకుపల్లి జానయ్య, ఎంఈఓ రవి, ఆర్ఐ సుందరి మట్టయ్య పాల్గొన్నారు.



సర్వాయి పాపన్న చరిత్రను పట్టించుకోని వలసపాలకులు

మోతె :సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్రను వలస పాలకులు పట్టించుకోలేదని గౌడజనహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నారాయణ సోమన్న విమర్శించారు.ఆదివారం మండలపరిధిలోని రాఘవపూర్ ఎక్స్‌రోడ్‌లో ఉన్న శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మామిడి సీతారాములు అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 324 వ వర్ధంతి నిర్వహించారు.అనంతరం పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ కార్యదర్శి కారింగుల శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మయ్యగౌడ్ ,కేశగాని వెంకన్నగౌడ్, చింతలపాటి రవి, తండు మల్సూరు, రాపర్తి పుల్లయ్య,నకిరేకంటిమల్లయ్య, ఐతమైన జగ్గయ్య, బొడ్డు శ్రీను, పాలకూరి సైదులు, బత్తిని రాములు, కారింగుల కిరణ్ పాల్గొన్నారు.

మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-మద్దిరాల

మహనీయులైన బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ లాంటి వ్యక్తుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని టీఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి పరుశరాములు పిలుపునిచ్చారు.మంగళవారం మండలకేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు.గురువారం మండల కేంద్రంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు.పార్టీలు, కుల మతాలకు అతీతంగా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అన్నెపర్తిజ్ఞానసుందర్,మద్దెల నరేష్,దేవరపల్లి చంద్రయ్య,రాంపాక మధు, పాల్వాయి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల మాయాజాలంతో రైతుల్ని బలిచేయొద్దు

- రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిల్లర్ల మాయాజాలంతో రైతులు బలవుతున్నారని రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు.మంగళవారం ఆంధ్రా నుంచి వచ్చిన లారీల వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పది రోజుల కిందటే యాసంగి సీజన్ ప్రారంభమైందన్నారు.మొదట్లో రైతుల వద్ద మిల్లర్లు అధిక ధర వెచ్చించి ధాన్యం కొనుగోలు చేశారని తెలిపారు.సోమవారం సాయంత్రం నుండి క్వింటాకు రూ.150 నుండి రూ. 200 తగ్గిస్తున్నారని ఆరోపించారు.ఆంధ్రా నుంచి పెద్దఎత్తున ధాన్యం దిగుమతి చేసుకోవడం వల్ల ధర తగ్గించారని విమర్శించారు.ఒక్కో మిల్లుకు రోజుకు ఎనిమిది నుంచి పది లారీల్లో ధాన్యం దిగుమతి అవుతుందన్నారు.దాని పద్ధతిగా ఇక్కడ పండిన పంటకు ధర తగ్గుతుందని వాపోయారు.ఆంధ్రా ప్రాంతంలో బ్రోకర్లు ధాన్యాన్ని తక్కువ ధర కొనుగోలు చేసి లారీలో రవాణా చేస్తున్నారని చెప్పారు. అక్రమరవాణా అరికట్టాల్సిన అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ధాన్యం రాకను పూర్తిగా అరికట్టి ఇక్కడ ధాన్యాన్ని మంచి ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్త రాములుగౌడ్, శీలం గిరి, చిలకలసైదులు, వెంకటయ్య, మహేందర్‌రెడ్డి, రామలింగం తదితరులు పాల్గొన్నారు.



31 వరకు పన్నులు చెల్లించొచ్చు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపాలిటీపరిధిలోని ఇంటిపన్నులు, వాణిజ్య సముదాయ పన్నులు 5 శాతం రాయితీతో ఈనెల 31 వరకు చెల్లించొచ్చని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



విద్యార్థులకు పరీక్షాప్యాడ్స్, పెన్సిళ్లు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బలగం సినిమా నటుడు కొమురయ్య తాత (కేతిరి సుధాకర్‌రెడ్డి) హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ వారు వారి సౌజన్యంతో దాత లయన్ టి.వెంకటేశ్వర్లు సహకారంతో చిన్నారులకు పలకలు, పెన్సిల్స్,8, 9తరగతులు చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్‌ను సినీ నటుడు కొమురయ్య చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య,కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్‌యాదవ్, క్లబ్ సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, ఇమ్మడి వెంకటేశ్వర్లు, ఖాకీ వెంకట్ రెడ్డి, నాగేంద్ర చారి, పద్మనాభ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తిని నాగేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బంజారా భవనానికి రూ.2 కోట్లు నిధులు విడుదలపట్ల హర్షం

నవతెలంగాణ-అర్వపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగతుర్తి నియోజకవర్గంలో గిరిజన/బంజారా భవన నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు విడుదల చేయడంపై పలువురు బీఆర్ఎస్ నాయకులు గిరిజన సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రులు సత్యవతిరాథోడ్, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్‌కుమార్ చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బంజారా సర్పంచులు లునావత్ స్వాతిరవీందర్‌నాయక్, రమావత్ పిర్రమ్మ, గుగులోత్ మాణిక్యంనాయక్, ఎంపీటీసీ బాణావత్ బిక్కునాయక్,ఉపసర్పంచ్ సుజాత సంజీవనాయక్,కేలోతు రవీందర్‌నాయక్, కేతావత్ శ్రీను నాయక్, గుగులోత్ అచ్చమ్మబాయి, అంగోతు బుజ్జమ్మ బాయి,లునవత్ బద్రు నాయక్, బీమా నాయక్, సురేందర్‌నాయక్, నాగులునాయక్, వెంకటేష్‌నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకులు బొడ్డు విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు.విద్యార్థులు ఏ పరీక్షలు రాయాలన్నా భయాందోళనతో కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. మొన్నటికి మొన్న టీఎస్పీఎస్సీ పేపరు లీకేజీలతో లక్షలాదిమంది విద్యార్థులు రోడ్డు పాలయ్యారన్నారు.నిన్న పదవతరగతి తెలుగు పేపర్ లీకేజీ,ఈ రోజు హిందీ పేపర్ లీకు కావడంతో రాష్ట్రంలోని విద్యార్థులు అయోమయంలో పడ్డారన్నారు.పేపరు లీకేజీకి కారణమైన వారిని శిక్షించాలని కోరారు.



టెన్త్ ప్రశ్నాపత్రం లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

పదోతరగతి ప్రశ్న పత్రం తెలుగు, హిందీ పేపర్లు వాట్సాప్ ద్వారా లీకేజీ చేసిన వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం తిరుమలగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మొన్న టీఎస్పీఎస్సీలో టౌన్ ప్లానింగ్ పరీక్ష లీకేజీని మరవకముందే నిన్న పదోతరగతి పరీక్షలు ప్రారంభమై మొదటిరోజు తెలుగు, నేడు హిందీ పేపర్ లీకేజీలు చేయడం దారుణమన్నారు. పర్యవేక్షణ లోపం చేసినందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్,మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.



వీరయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వీరయ్య మృతి బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య అన్నారు.మండలపరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన ఆ పార్టీ గ్రామ ప్రధానకార్యదర్శి గద్దల వెంకన్న తండ్రి గద్దల వీరయ్య మరణించిన సమాచారం తెలుసుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలఉపాధ్యక్షులు దంతాలవెంకన్న, సుదర్శన్‌రెడ్డి, అన్నారం మాజీ సర్పంచ్ మీసాల లచ్చయ్య, ఉపసర్పంచ్ కొండేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడితే కేసులు నమోదు చేస్తాం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని నార్కట్‌పల్లి సీఐ శివరాంరెడ్డి, చిట్యాల ఎస్సై ఎన్.ధర్మ హెచ్చరించారు. సోమవారం రాత్రి చిట్యాల కూడలిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలను డ్రైవింగ్ చేయవద్దని వారు హెచ్చరించారు.

సబ్ స్టేషన్‌కు స్థల పరిశీలన చేయాలని వినతి

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు కావడంతో గ్రామంలో గ్రామ కంట భూమి స్థల పరిశీలన చేయాలని గ్రామ పెద్ద మనుషులు మంగళవారం తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిగిరి అనిత విద్యాసాగర్, ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్ ,సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు సుదగాని సత్త రాజయ్య, బుగ్గ నవీన్ గ్రామస్తులు నర్సింలు, బిక్షపతి ,స్వామి, రాజు, పరశురాములు, నరేందర్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాసంపై చర్చ...

- భువనగిరి మున్సిపాలిటీలో కౌన్సిలర్ లు రహస్య భేటీలు
- ఇప్పటికే మూడుసార్లు బేటి అయిన కౌన్సిలర్లు
- చైర్మెన్ రేస్‌లో బీఆర్‌ఎస్ కౌన్సిలర్ ఖాజా అజీమ్ మోద్దిన్
- కాంగ్రెస్ నుంచి పొత్నక్ ప్రమోద్ కుమార్



నవతెలంగాణ -భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ మొదటగా యాదగిరిగుట్టలో మున్సిపల్ చైర్మెన్ పై అవిశ్వాస తీర్మానం మొదలుపెట్టుగా, ఆలేరు, భువనగిరి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్‌లకు అవిశ్వాస వేడి తాకింది. యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మెన్‌హైకోర్టులో స్టే తెచ్చుకోగా , ఆలేరు మున్సిపల్ చైర్మెన్ అవిశ్వాసంపై ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కౌన్సిలర్లతో చర్చలు జరిపి సద్దుమణిపించారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాసం సద్దుమనిగేల స్థానిక కౌన్సిలర్లతో చర్చలు జరిపారు. కాగా భువనగిరి మున్సిపాలిటీలో 2020 జనవరిలో జరిగిన ఎన్నికలలో బీఆర్ఎస్ 15, కాంగ్రెస్ 11, బీజేపీ 7, ఇండిపెండెంట్ ఇద్దరు చొప్పున గెలుపొందారు. కాగా ఇద్దరు ఇండిపెండెంట్‌లు, బొమ్మాయిపెల్లికి చెందిన వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు. దీంతో టీఆర్ఎస్ సంఖ్యాబలం 18కి చేరింది. కాగా అవిశ్వాస తీర్మానంపై కలెక్టర్ కు 24 మంది సంతకాలతో కూడిన లేఖను అందజేశారు.

మూడు గ్రామాలు భువనగిరి మున్సిపాలిటీలో విలీనం..... విలీనం వర్సెస్ భువనగిరి....

భువనగిరి మండలంలోని రాయగిరి మేజర్ గ్రామపంచాయతీ తో పాటు, పగిడిపల్లి, బొమ్మాయి గ్రామపంచాయతీలు విలీనం అయ్యాయి. అప్పట్లో మున్సిపాలిటీలో విలీనంను అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు వ్యతిరేకించారు. కాగా 2020 జనవరిలో జరిగిన ఎలక్షన్లలో 35 వార్డులకు పోటీ చేయగా అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థులు గెలుపొందారు. మున్సిపల్ చైర్మెన్ విషయంపై అందరి అభిప్రాయాలను తలకిందులు చేస్తూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి రాయగిరి గ్రామపంచాయతీకి మున్సిపల్ చైర్మెన్‌తో పాటు వైస్ చైర్మెన్ పదవి ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి రాజేసుకుంది. కాగా 30 వ వార్డు కౌన్సిలర్ కాజా అజీముద్దీన్ చైర్మెన్ పదవికి పోటీపడ్డాడు. రాయగిరి కి చెందిన ఇద్దరు వ్యక్తులకు చైర్మెన్, వైస్ చైర్మెన్ ఇవ్వడం పై భువనగిరిలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ విషయంపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేసినప్పటికీ అధికార పార్టీ చాకచక్యంగా తిప్పికొట్టింది. కానీ ప్రస్తుతం మూడు సంవత్సరాలు కావడంతో అవిశ్వాస తీర్మానానికి అనుకూల సమయం వచ్చేసింది. అవకాశం కోసం వేచి చూసిన కౌన్సిలర్లు (టి)బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీలను కలుపుకొని అవిశ్వాస తీర్మానం లేఖను ఫిబ్రవరి 7వ తేదీన కలెక్టర్ కు అందజేశారు. కలెక్టర్ 30 రోజులలో అవిశ్వాస తీర్మానంపై స్పందించాల్సి ఉంది. మార్చి 7తో 30 రోజుల గడువు ముగిసింది. గ్రేస్ పీరియడ్ పది రోజులు సమయం ఉంటుంది. మార్చి 17వ తేదీతో గ్రేస్ పీరియడ్ సమయం కూడా ముగిసింది. కాగా చైర్మెన్ పదవి కోసం బీఆర్ఎస్ నాయకులు ఖాజా అజీముద్దిన్ పోటీలో ముందు వరుసలో ఉండగా, కాంగ్రెస్ మున్సిపల్ పోత్నక్ ప్రమోద్ కుమార్ కూడా చైర్మెన్ పదవి కోసం పట్టుబడుతున్నట్లు సమాచారం. ఏదేమైనా ఈసారి అవిశ్వాస తీర్మానంతో తిరిగి చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులను భువనగిరి వాసులకే దక్కాలని అవిశ్వాస తీర్మానం అందజేసిన మెజార్టీ కౌన్సిలర్లు అభిప్రాయపడుతున్నారు.

అవిశ్వాస తీర్మానంపై కోర్టుకు వెళ్లిన కౌన్సిలర్లు...

భువనగిరి మున్సిపల్ చైర్మెన్ ఏన బోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కృష్ణయ్య పై పెట్టిన అవిశ్వాస తీర్మానం గడువు ముగియ్యడంతో కలెక్టర్ కార్యాలయం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో కౌన్సిలర్లు కోర్టు మెట్ల ఎక్కారు. కాగా (అవిశ్వాస తీర్మానం పెంపు నాలుగు సంవత్సరాలు) మున్సిపల్ చట్టం అమలు విషయంపై ఈనెల 10వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ పై వాదనలు జరగనున్నట్లు సమాచారం కాగా ఈ వారం పది రోజుల్లో ఏదో ఒకటి జరుగుతుందని ఆశిస్తున్నారు.

అవిశ్వాస అమలు చేయడానికి మూడు సార్లు సమావేశం.....

ఫిబ్రవరి 7వ తేదీన అవిశ్వాస తీర్మాన లేఖను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. అవిశ్వాస తీర్మానానికి ముందు వివేరా హోటల్‌లో మెజార్టీ కౌన్సిలర్లు (26) రహస్య సమావేశం నిర్వహించారు. అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేసిన తర్వాత యాదగిరిగుట్ట లోని హోటల్లో మరొకసారి సమావేశమయ్యారు. మూడోసారి భువనగిరిలోని బీజేపీ కౌన్సిలర్ ఇంట్లో రహస్య సమావేశం జరిపారు. అవిశ్వాస తీర్మానం అమలు చేయకపోవడం విషయంపై అధికారులపై ఒత్తిడి తీసుకొస్తూ, కోర్టును ఆశ్రయించారు. అవిశ్వాస తీర్మానంపై స్టే తీసుకురాకుండా ముందుగానే హైకోర్టులో కేవీటి తీసుకొచ్చారు.

ఊరూరా తెరలు

- ఎటుచూసినా కన్నీటి పోరలు
- బలగం సినిమా చూస్తూ.. కన్నీరుమున్నీరు
- బంధం మారుతోంది బలగం ఒక్కటవుతోంది
- గ్రామాలలో దండోరతో ప్రచారం
- ప్రజాప్రతినిధుల సహకారంతో సినిమా ప్రదర్శన



పల్లెల్లో కన్నీటి , తెరలు, పొంగుతున్నాయ్.. మనుషుల హృదయాలు ద్రవించిపోతున్నాయి..పేగు బంధాలు ఒక్కోటిగా పెనువేసుకుంటున్నాయి.. చిన్న పెద్ద మరిచి నడి ఊర్లోను ఎక్కెక్కి ఏడుస్తున్నారు...దూరమైనోళ్లను దూరంగా బతుకుతునోళ్లను తలుచుకుని మదనపడుతున్నారు... పంతాలు పట్టింపులను పక్కనబెట్టి మళ్లీ ఒకటవుతున్నారు...అదే మన నిజమైన, బలగం, అంటూ ఆనందం భాష్పాలు రాల్చుతున్నారు.

నవతెలంగాణ-బొమ్మలరామారం

చిన్న సినిమాగా విడుదలై.. భారీ విజయం సాధించిన చిత్రం బలగం. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏకంగా రూ.25 కోట్ల వరకు కలెక్షన్లు కొల్లగొట్టి భళా అనిపించింది. సినిమాను థియేటర్లలోచూసిన అభిమానులు తమ కుటుంబ సభ్యులు, బంధువులకు చూపించాలన్న తాపత్రయంలో అనేక గ్రామాల్లో ఎల్ఈడీ స్క్రీన్లలో ప్రదర్శిస్తున్నారు. తాజాగా.. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో సోమవారం రాత్రి సినిమాను ప్రదర్శించారు.దీంతో సినిమాను చూసిన వందలాది మంది గ్రామ ప్రజలు క్లైమాక్స్‌లో కన్నీరుమున్నీరుగా విలపించారు. పగలు ప్రతీకారాలు ఆగాలంటే... ఒకవైపు ఆగితే రెండోవైపు అలసిపోయి అవుతారని ఓ చిత్రంలో కథానాయకుడు తండ్రి భావిస్తాడు. అలసిపోతే కాదు, మనుషులు మారితేనే పగలాగుతాయని హీరో భావించి ప్రతి ఒక్కరికి ప్రేమతో దగ్గరవుతుంటాడు. చివరికి అనుకున్న మార్పును తీసుకొచ్చి రెండు గ్రామాలు, రెండు కుటుంబాలు కలిసిపోయేందుకు కారణవుతాడు. చిత్రంలో దర్శకుడు చూపించే మూడు గంటల సినిమా నిజజీవితంలో సాధ్యమా అనే ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నమైన... అదే ఆచరణలో అసాధ్యమేమి కాదని నిరూపిస్తుంది ' బలగం చిత్రం..! ఎన్నో నేరారోపితాలకు నెలవుగా మారుతున్న తరుణంలో ప్రేమాప్యాయతలు, అనుబంధాలను ప్రతి ఒక్కరితోనూ తట్టిలేపుతూ పల్లె పల్లెకు విస్తరిస్తుంది ప్రదర్శన. చిన్న చిన్న మనస్పార్థాలతో మాటలు కూడా కరువైనచోటు మళ్లీ అనురాగాపు పరిమాళాలను వెదజల్లుతోంది. అన్ని వర్గాల ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఈ చిత్రం తెలంగాణలోని గ్రామ గ్రామాన ప్రతి గుండెను కదిలిస్తోంది అందరినీ ఒక్కటి చేస్తుంది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో లబ్ధిదారుల వాటాపై అవగాహన కల్పించాలి



- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

గొర్రెల పంపిణీ పథకంలో లబ్దిదారుల వాటా గురించి అవగాహన కలిగించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ పశు వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన పశు వైద్య అధికారులతో సమావేశమై జిల్లాలో చేపట్టబోయే రెండవ విడుత గొర్రెల పంపిణీ సన్నద్ధత కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ, ఇప్పటికే గుర్తించిన లబ్దిదారులకు వారి వాటా ధనం గురించి గ్రామాలలో క్షేత్ర స్థాయిలో వారిని కలిసి అవగాహన కల్గించాలని ఆదేశించారు. లబ్దిదారుల దరఖాస్తు ఫారము, కుల ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం కాపీ మొదలైన ధృవీకరణ పత్రాలను సేకరించి ఇ-లాభ్ పోర్టల్లో నమోదు చేసి గొర్రెల కొనుగోలుకు వెళ్లేందుకు వారిని సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో 15,392 యూనిట్లను రెండవ విడుతలో కొనుగోలు చేయాల్సి వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ వి కృష్ణ, సహాయ సంచాలకులు డాక్టర్ ఐలయ్య, డాక్టర్ సంజీవరావు, డాక్టర్ మోతీలాల్, జిల్లాలోని పశు వైద్య అధికారులు పాల్గొన్నారు.



పులిగిల్ల, గోలిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల ఎన్నిక

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని పులిగిల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పాశం స్వామి ఆధ్వర్యంలో ఎన్నికైన పులిగిల్ల , గోలిగూడెం గ్రామ శాఖల అధ్యక్షులను మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బుగ్గ వెంకటేశం , కంచి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరపాటి శ్రీనివాస్, బుగ్గ మల్లయ్య, కల్లెం జంగారెడ్డి, పర్వతం రాజు, కొంతం నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డేమాన్ దేవేందర్, ఎస్కే లతీఫ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలను వృద్ధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ విప్,శాసన సభ్యురాలు గొంగిడి సునీత



నవతెలంగాణ -ఆలేరుటౌన్

నిరుపేదలను వృద్ధిలోకి తీసుకురావడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని , రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ నిధులచే నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ముఖ్యఅతిథిగా హాజరై ఆమె లబ్దిదారులకు ఇండ్ల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో రాష్ట్రం దేశంలోనే అగ్రభాగాన నిలిచింది అన్నారు. 64 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను, 58 ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్ధారించాల్సి ఉంది. పోలీస్ బందోబస్తు మధ్య డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ జరిగింది.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ , ఆర్అండ్‌బి ఈఈ శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మెన్ మాధవి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, పిఎసిఎస్ చైర్మెన్ మొగ లగాని మల్లేశం, వైస్ చైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి,కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నరసింహులు, కౌన్సిల్ సభ్యులు బింగి . లతా రవి, చింతకింది మురళి, ఆడెపు బాలస్వామి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేష్ , పోరెడ్డి శ్రీనివాస్, సీస మహేశ్వరి, దాసి సంతోష్, జల్లి నరసింహులు, కుండే సంపత్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

జడల అమరేందర్ పుట్టినరోజు వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల

నవ తెలంగాణ - భువనగిరి



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శాలువా పూలమాలలతో సత్కరించారు. బీఆర్ఎస్ శ్రేణులు అభిమానులతో పాటు, ఇతర పార్టీ నాయకులు అమరేందర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, పట్టణ నాయకులు ఎ.వి కిరణ్ కుమార్, జడల యశీల్ గౌడ్ పాల్గొన్నారు.



బియ్యం అందజేత

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం ఇటీవల గ్రామానికి చెందిన ఎదునూరి యాదమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ మహేష్ మంగళవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్య గ్రామ శాఖ అధ్యక్షులు ఉమాశంకర్ ,చీర బోయిన మల్లేశం ,కందుల నర్సింగరావు, భాస్కర్ ,ఉపేందర్, బాబాజీ ,వెంకటేష్ ,కుమార్ ,మహేందర్ ,సాయి, శ్రీకాంత్, సత్తయ్య, ఉదయ్, గణేష్ ,దేవేందర్. దశరథ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ భువనగిరిరూరల్



మండలంలోని అనంతారం గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధుల రూ.9 లక్షలతో పాఠశాల నూతన భవనానికి మంగళవారం ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సామల వెంకటేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ , జెడ్పీటీసీ సుబ్బూరి బీరు మల్లయ్య వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి ,మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కంచి మల్లయ్య, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, సర్పంచి చిందం మల్లికార్జున్, ఉప సర్పంచ్ విట్టల్ వెంకటేష్, వార్డ్ మెంబర్లు కట్కూరి వేణు, గుమ్ముల గణేష్ ,లింగాల కృష్ణవేణి, పలసల ఆరోగ్యమ్మ .తదితరులు పాల్గొన్నారు.

ఉరుములు మెరుపులతో భారీ వర్షం



నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం పలు గ్రామాలలో మంగళవారం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురువగా కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగింది. దీంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. పటేల్ గూడెం,శర్బన పురం,కొల్లూరు, శ్రీనివాసపురం టంగుటూరు గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన వడగల్లు వర్షం పడడంతో పొట్టకు వచ్చిన వరి పంట రాళ్ల దెబ్బలకు రాలిపోయింది. వరి పైరు నేలకొరిగింది. అక్కడక్కడ మామిడికాయలు రాలిపోయాయి అక్కడక్కడ కరెంటు వైర్లు తెగిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

మోటకొండూర్ : మోటకొండూరు మండలంలోని పలు గ్రామాలలో రాళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలు వరి అమ్మనబోల్, మాటూర్ ,చందేపల్లి పలు గ్రామాలలో భారీ వర్షం కురవడంతో పంటలు నష్టపోయామని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

అభివృద్ధి పనులకు ఎంపీపీ శంకుస్థాపన

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలపరిధిలోని ఏటీపీ తండా గ్రామపంచాయతీలో భువనగిరి మండల ప్రజా పరిషత్ నిధుల నుండి రూ 8,30,000 తో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ, వాటర్ పైప్‌లైన్ పనులకు ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యాక్రమంలో సర్పంచ్ కేతావత్ సక్రి, ఎంపీటీసీలు సుజాత గోవర్ధన్, రాంపల్లి కృష్ణ, ఏ ఈ ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా రెండవ రోజు హిందీ పరీక్ష



- 8952 హాజరు,16 గైర్హాజరు

నవ తెలంగాణ భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారం హిందీ పరీక్ష జరిగాయి.రెగ్యులర్ విద్యార్థులు 8968 విద్యార్థులకు గాను 8952 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రవేట్ విద్యార్థులు ముగ్గురుకుగాను ఒక్కరు హాజరయ్యారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి బీబీనగర్ లోని రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. డీఈఓ కే నారాయణరెడ్డి బీబీనగర్ లో ఐదు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 21 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. మండల విద్యాశాఖ అధికారులు తాసిల్దారులు మండల అభివృద్ధి అధికారులు 11 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.



అద్దంకి దయాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అద్దంకి దయాకర్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ ఆలేరు నియోజకవర్గ నాయకులు మంగళవారం ఉప్పల్ లో ఆయన నివాసంలో కలిసి యాదాద్రిశ్రీలక్ష్మినర్సింహస్వామి ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుజ్జ బలరాం నేత గుండు నరసింహ గౌడ్ గుడ్ల నరేష్ కుమార్ ములుగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ల లీకేజీ ఘటనపై విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ- యాదగిరి గుట్ట

పదవ తరగతి పరీక్ష పేపర్లను లీక్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పివై ఎల్ రాష్ట్ర కోశాధికారి బేజాడి కుమార్ కోరారు. మంగళవారం స్థానిక యాదగిరిగుట్టలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జామ్ ప్రారంభమైన ఏడు నిమిషాలకే ప్రశ్న పత్రం లీకు కావడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో మోటే శ్రీకాంత్ , గుల్లని బాలరాజు, ఎస్ రాజు, వి రమేష్, బి చరణ్, బాలకృష్ణ ,అరుణ్ ,సిద్ధులు ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు దేశానికి వెలుగు

ఆలేరురూరల్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు దేశానికి వెలుగు లాంటి దని సర్పంచ్ ఎస్ రెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రియ ,ఆశ నోడల్ అధికారి పెద్ద లక్ష్మి ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంపల విజయకుమార్ ,ఏఎన్ఎంలు లక్ష్మి, నిర్మల, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన

యాదగిరిగుట్ట రూరల్:బస్వాపూర్ రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామస్తులు చేస్తున్న ఆందోళన మంగళవారం 20వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

వారాంతపు సెలవులు ఇవ్వాలి

నవతెలంగాణ - భువనగిరి



మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఎండాకాలంలో ఒకపూట, వారాంత సెలవులు ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు ఎండలో రోడ్లు మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నారని తెలిపారు. ఈ వేసవికాలంలో పనిచేయలేకపోతున్నారు. ఎండలో రెండో పూట రావడం వలన చాలా ఇబ్బందికరంగా ఉన్నందున ఒక పూటకావాలని వారాంతపు ఆదివారం సెలవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బట్టు కొండయ్య రాజయ్య శంకరయ్య మహిళా కార్మికులు శాంతమ్మ శ్యామల నర్సమ్మ యాదమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

పాలసేకరణ ధర పెంపును హర్షిస్తూ పాలాభిషేకం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఉమ్మడినల్లగొండ రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార యూనియన్ లిమిటెడ్, పరిధిలో పాడి రైతులకు పాల సేకరణ ధరను భారీగా పెంచడాన్ని, హర్షిస్తూ, పాల సొసైటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం పాలసీతలీకరణ కేంద్రం ఆవరణలో సంఘాల చైర్మెన్లు ముఖ్యమంత్రి కేసీఆర్ , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, నార్మల్, మదర్ డెయిరీయూనియన్ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి ఫ్లెక్సీ కి , పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘాల అధ్యక్షులు పి. సతీష్ రెడ్డి, ఎం. రంగయ్య, ఎం. సాంబిరెడ్డి, కే సిద్దులు, కే వెంకటేష్, యు. రాములు, ఎం. భాస్కర్, వి. రవి, జే. మల్లేష్, ఎం. రామ్ దయాకర్ రెడ్డి , ఎస్ .బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికీ సీపీఐ'ని విజయవంతం చేయాలి

నూతనకల్ :సీపీఐజాతీయ కమిటీ పిలుపుమేరకు ఇంటింటికి సీపీఐ అనే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మూరగుండ్ల లక్ష్మయ్యసీపీఐ జిల్లా సమితి సభ్యులు తొట్ల ప్రభాకర్ పిలుపునిచ్చారు.మంగళవారం మండలకేంద్రంలో ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.ఈనెల 14న హైదరాబాదు నుండి ప్రారంభమై రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలోని ప్రతి గడప తిరిగి మే 14న కొత్తగూడెంలో ముగింపు బహిరంగసభ ఉంటుందన్నారు.సభకు విద్యార్థులు, మేధావులు, ప్రజాతంత్రవాదులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మద్దెల రామ్మూర్తి, నాయకులు కనుకటి లక్ష్మయ్య,వీరన్న, ఉప్పలయ్య, పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు

మిర్యాలగూడ : మండలంలోని యాద్గార్ పల్లి, ఆలగడప గ్రామాలలో గ్రామంలో నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాలు మంగళవారం ముగిశాయి.కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్,టు ప్రిన్సిపాల్, చైర్మెన్ డా.భిక్షమయ్య అధ్యక్షతన జరిగిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డా.పి.మద్దిలేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పులమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.కోటయ్య,ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ టు ప్రోగ్రామ్ ఆఫీసర్ జె.నరేందర్‌రెడ్డి,సర్పంచ్ దుండిగల్ యాదమ్మ శ్రీనివాస్,ఎంపీటీసీ వెంకటమ్మ, గ్రామ కార్యదర్శి బంటు విజయ్‌కుమార్, ఆలగడప గ్రామ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, బోధన ,బోధనేతర సిబ్బంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

పేపర్ లీకేజీ బాధ్యులను శిక్షించాలి

మిర్యాలగూడ:వరుసగా రెండో రోజు కూడా లీకైన పదవ తరగతి పేపర్ వ్యవహారంపై విచారణ జరిపించడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైన లక్షలాదిమంది విద్యార్థులు ప్రశ్నాపత్రం లీక్ జరిగిందనే అనుమానంతో తీవ్రమైన నిరాశ,నిస్పృహలకు గురవుతున్నారు.ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని బాధ్యులను కఠినంగా శిక్షించాలి.నిన్న తెలుగు ప్రశ్నాపత్రం సంఘటన మరువక ముందే ఈ రోజు హిందీ ప్రశ్నాపత్రం వాట్సాప్ లో పరీక్ష ప్రారంభమైన అర్ధగంటకే దర్శనం ఇవ్వడంతో అసలు ఏం జరుగుతుందో అని విద్యార్థులు వారి తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నాం న్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, మహేష్‌గౌడ్,వంశీ, సంజీవ్, కిరణ్, కోటేశ్వరరావు, వరప్రసాద్, కృష్ణ, శ్రీనివాస్,సూర్య, మధు పాల్గొన్నారు.

పరామర్శ

తిరుమలగిరి సాగర్:తిరుమలగిరి సాగర్ ఇటీవల కాలంలో అనారో గ్యంతో రంగుండ్ల మాజీ ఎంపీటీసీ ధరావత్ పంతు నాయక్ మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ మంత్రివర్యులు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు.కుటుంబసభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల అధ్యక్షులు రమావత్ కృష్ణానాయక్, గౌరవాధ్యక్షులు శాగం పెద్దిరెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, కాంగ్రెస్ నాయకులు బద్దల వెంకన్న, పాండునాయక్, బాలునాయక్, లక్ష్మణ్‌నాయక్, సక్రునాయక్, ధరావత్ హరినాయక్, కిషన్‌నాయక్, శివకృష్ణనాయక్, భగవాన్‌నాయక్ పాల్గొన్నారు.

'కంటివెలుగు'ప్రారంభం

దేవరకొండ:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ రజిని శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు.దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేష్, పీఎంఓఓ హరి, భువనేశ్వరి, బ్రహ్మచారి, గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత, బీసీ పొలిటికల్ యువజన జేఏసీ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్‌గౌడ్, ఏఎన్‌ఎం చంద్రకళ పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం సాధించాలని తీర్థయాత్ర

అడవిదేవులపల్లి:మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు హ్యాట్రిక్ విజయం సాధించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కూరాకుల చినరామయ్య ఆధ్వర్యంలో తీర్థయాత్ర చేపట్టారు. ఈ తీర్థయాత్ర తిరుపతి శ్రీశైలం కాణిపాక పుణ్యక్షేత్రాల్లో నల్లమోతు భాస్కరరావు పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ చినరామయ్య, గోపీనాథ్, పోలు నాగార్జున, పద్మజ, పెనుబల్లి రవి, కట్ల సైదయ్య, ఎడ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.25 వేలివ్వాలి

చండూరు :అకాల వర్షాలనికి నష్టపోయిన రైతాంగాన్నికి ఎకరానికి రూ.25 వేలిచ్చి ఆదుకోవాలని కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కురిసిన వర్షానికి మున్సిపల్ కేంద్రంలోని అంగడిపేటలో తిరందాస్ వెంకటేశం ఇంటి పైకప్పు గాలికి కొట్టుకపోవడంతో మంగళవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేల ఆర్థికసాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ చండూర్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్, కల్లేట్ల మారయ్య, బొమ్మకంటి శేఖర్, అనంత నర్సింహా, మహమ్మద్ రఫీ, దేవా, రాపోలు వెంకటేశం, కర్నాటి యాదయ్య, కర్నాటి శ్రీను, వంగూరి యాదయ్య, ఆవుల అశోక్, సాగర్ రెడ్డి, సోము లింగస్వామి పాల్గొన్నారు.

డ్రయినేజీ అస్తవ్యస్తం



నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రంలో సుమారు 30 ఏండ్ల కింద నిర్మించిన డ్రయినేజీ కాలువలు పూర్తిగా దెబ్బతిన్నాయి.గ్రామంలో చాలాచోట్ల డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.గతంలో నిర్మించిన డ్రయినేజీలు రాతి కట్టడాలు కావడంతో అవి నిర్మించి చాలా కాలం అవడంతో రాళ్లు కూలిపోయి మురుగునీరు సరిగా ప్రవహించక చాలాచోట్ల పెద్ద పెద్ద మురుగునీరు గుంతలు ఏర్పడ్డాయి. బస్టాండ్ సెంటర్ నుండి ముదిరాజ్ కాలనీ మీదుగా ప్రస్తుత ఎంపీటీసీ ఇంటి ముందు నుండి చండూరు రోడ్డుకు వెళ్లే దారిలో డ్రైనేజీ కాలువ పూర్తిగా దెబ్బతిని రాళ్లు కూలిపోయి నీళ్లు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది.దీనికి తోడుగా గతంలో వేసిన సీసీరోడ్లు కూడా దెబ్బతిని పెద్ద పెద్దగుంతలు ఏర్పడి రోడ్లపై మురికి నీరు, వర్షపు నీరు నిలబడి చాలా రోజులపాటు ఉండడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు కాలనీవాసులు పేర్కొంటున్నారు.ఏపీజీవీబీ బ్యాంకు వెనక బాగన ఉన్నా డ్రయినేజీ కాలువలో నీరు నిల్వ ఉండడంతో దోమలకు నిలయంగా మారింది.అంబేద్కర్ చౌరస్తాలో, గాలెంక అయోధ్య చౌరస్తాలో చిన్నపాటి వర్షానికి రోడ్డుపై వర్షపు నీరు నిలిచి కుంటలను తలపిస్తున్నాయి.రచ్చబండ నుండి బస్టాండ్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన డ్రయినేజీ కాలువ పూర్తిగా దెబ్బతిని నివాస గృహాల ముందు మురుగునీరు నిలిచి దుర్వాసన రావడంతో పాటు ఈగలు, దోమల వలన తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు.ప్రతి ఇంటికి ఇంకుడుగుంత నిర్మించడం ద్వారా మురుగు నీరు సమస్యను కొంతవరకు పరిష్కరించవచ్చును. దానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి ఇంటికి ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని, ఒక ఇంకుడుగుంతకు రూ.5500 ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ప్రజలకు వాటిపై అవగాహన కల్పించేవారు కరువయ్యారు.పైగా రెండేండ్ల నుండి గ్రామంలో ఇంకుడు గుంతలు నిర్మించుకున్న వారికి అధికారులు బిల్లులు ఇవ్వలేదని పలువురు ఆరోపిస్తున్నారు .ప్రభుత్వం నాంపల్లి మండలకేంద్రానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించి అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మురుగుకాల్వ పాడైపోయింది
కామిశెట్టి యాదయ్య- నాంపల్లి



ఇక్కడ మురికి కాలువ రాళ్లు కూలిపోయి కాలువ పాడైపోయింది.చాలాకాలంగా మురుగు నీరు, వర్షపు నీరు వెళ్లిపోకుండా నిల్వ ఉండి దుర్వాసన, దోమలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. దయచేసి డ్రయినేజీ నిర్మాణం చేసి మా ఆరోగ్యాలను కాపాడండి.

మురికి కాల్వలు కూలిపోయాయి
గ్రామపంచాయతీ సఫాయి కార్మికులు

గ్రామంలో కొన్ని మోరీలు చాలా సంవత్సరాల కింద కట్టినవి కావడం వలన అవి కూలిపోయి తీయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నాం.మోరీల కంటే రోడ్లు ఎత్తుగా ఉండడం వలన తీసిన కొద్ది రోజులకే త్వరగా మట్టితో నిండిపోవడం జరుగుతుంది.లోతుగా ఉన్నవాటిని, కూలిపోయిన మోరీలను తొలగించి మళ్లీ కొత్తవి నిర్మిస్తే మోరీలను ఎప్పటికప్పుడు సులువుగా శుభ్రపరచడానికి వీలవుతుంది.

త్వరలో సమస్యను పరిష్కరిస్తాం
ఎండి సత్తార్, పంచాయతీ కార్యదర్శి, నాంపల్లి

గ్రామపంచాయతీ పాలకమండలితో డ్రయినేజీ సమస్యలపై చర్చించి అతి తొందరలో సమస్యలు పరిష్కరిస్తాం.ప్రణాళికలు రూపొందించి పనులు చేపడ్తాం.

సమ్మె నోటీసు అందజేసిన వీఓఏలు

నవతెలంగాణ-నాంపల్లి




మండలంలోని గ్రామాలలో ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న గ్రామ సంఘం సహాయకులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఐకేపీ వీఓఏల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర మంగళవారం ఐకేపీ కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా వీవోఏల మండల అధ్యక్షురాలు ఎస్.కె సైదాభేగం మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.కనీస వేతనం 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితో పాటుగా ఉన్న మరికొన్ని తమ న్యాయమైన డిమాండ్లను, తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో ఏప్రిల్ మూడో తేదీ నుండి 16వ తేదీ వరకు ఆన్లైన్ పనులు బహిష్కరించి ఏప్రిల్ 17వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసంఘం సహాయకులు వెంకటమ్మ, వసుమతి, రోజా, రాణి, బుచ్చమ్మ, సౌమ్య, శ్రీలత, కళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు వేయండి మహాప్రభో..!

చింతపల్లి:మండలకేంద్రంలోని కుర్మపల్లి గ్రామపంచాయతీలో పలు వార్డులలో వీధిలైట్లు లేక ప్రజలు రాత్రిపూట కుక్కల బెడద తోపాటు మురికి కాలువలతో ఇబ్బందులు పడుతున్నామని కట్ట మహేష్, చెవిటి ధనంజయ్య, కొడారి పేర్కొన్నారు.మంగళ వారం వారు మాట్లాడుతూ గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులకు గ్రామపంచా యతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్‌కు వీధిలైట్లు వేసి సమస్య పరిష్కరించాలని మురికి కాలులు తొలగించి దోమల బెడద తగ్గించాలని పలుమార్లు గ్రామ ప్రజలు, యువకులు, యూత్ సభ్యులు విన్నవించినప్పటికీ ఫలితం లేదు.సమస్యల గురించి చెబితే మాకు సంబంధం లేదు.. బడ్జెట్ లేదని తప్పించుకుని మాట్లాడుతున్నారని వాపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వీధిలైట్లు పునరుద్ధరణ జరిపించాలని, మురికి కాలువలు చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు.





నార్మల్ డెయిరీ పాడి రైతులకు శుభవార్త

చింతపల్లి:నల్గొండ- రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార యూనియన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పాడిరైతులకు పాలరేట్లు పెంపు పై పలు రైతులు, రైతు సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తుందన్నారని మేనేజర్ కర్ణాకర్‌గౌడ్ మంగళవారం తెలిపారు.రైతుల సబ్సిడీ లోన్‌ను సద్వినియోగం చేసుకోవాలని, పశుబీమా పథకంలో యూనియన్ 50శాతం రాయితీ ఇవ్వనుందని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు, రైతు యూనియన్ సభ్యులు వినియోగించుకోవాలని కోరారు. ప్రతిరోజు 25 లీటర్ల నుండి 49 లీటర్ల వరకు పోసిన వారికి లీటర్‌కు రెండు రూపాయలు చొప్పున, 50 లీటర్ల నుండి ఆపై ఎక్కువ పోసిన వారికి మూడు రూపాయల వరకు కట్టిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పడకంటి మదారు, జెల్లా నర్సింహాగౌడ్, రాములుగౌడ్ పాల్గొన్నారు.

పాలెంలో హాత్ సే హాత్‌జోడో అభియాన్ యాత్ర

నకిరేకల్ :రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేసిన పాదయాత్ర గురించి గ్రామ గ్రామాన గడపగడపకు వారి సందేశాన్ని చేరవేసేందుకు మొదలుపెట్టిన హాత్ సే హాత్ జూడో అభియాన్ యాత్ర మండలంలోని పాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడుతూ కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావలసిన ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత పున్నమయ్య, ఎలిజాల నాగరాజు, మాచర్ల శేఖర్, తాటిపాముల లింగయ్య, సైదులు, మాధగోని సాయి, చింత గణేష్, ఆజాద్, కందుకూరి తేజ, అనిల్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

బూత్‌లలో విధిగా పనిచేయాలి

నవతెలంగాణ-పెద్దవూర

శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు విస్తారకులు ప్రతిబూతులో విధిగా పనిచేయాలని నాగార్జున సాగర్ అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకట్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఏరుకొండ నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లా డారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి నారాయణరెడ్డి,గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పి. శంకర్‌నాయక్, మండల ప్రధానకార్యదర్శి పల్లెబోయిన ఆంజనేయులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చెన్నం గంగ, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఏరుకొండ పద్మ, కిసాన్ మోర్చా అధ్యక్షులు నులక వెంకట్‌రెడ్డి,తల్వాది గోవిందు, యువమోర్చే ఉపాధ్యక్షుడు చిట్టిమల్ల శివ, రమావత్ నెహ్రూ, వీసం సైదులు,రమావత్ సుమన్ పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దవూర:పెద్దవూర మండలంలోని నాగార్జున సాగర్ పెద్దవూర జాతీయ రహదారి చలకుర్తి ఎక్స్ రోడ్డు వద్ద బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలుకాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా రామన్నగూడెం స్టేజి వద్ద సుంకిషాల ముత్యాలమ్మ ఆలయంలోకు యూత్ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జయవీర్ మండల గిరిజన నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో అలుగులు బ్రహ్మారెడ్డి, కోట నాగిరెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, యాదవ్ మండల అధికార ప్రతినిధి మోహన్ నాయక్, యువజన నాయకులు హనుమంత్ రెడ్డి, శ్రీకాంత్, జటావత్ రమేష్ పాల్గొన్నారు



పేపర్ లీకేజీకి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

- అక్షింతల కృష్ణమూర్తి విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ - భువనగిరి

విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే, పరీక్ష పేపర్ల లీకేజీ కి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్షింతల కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక కాచరాజు మినీ హాల్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన విభాగం లో సరియైన పర్యవేక్షణ లేకపోవడమే పరీక్ష పేపర్ల లీకేజీ కి ప్రధాన కారణమని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ లో అనేక ప్రధాన పోస్టులు, జిల్లా విద్యాశాఖాధికార్ల, మండల విద్యాశాఖాధికార్ల, మరియు ఉపాధ్యాయుల పోస్టలు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చాలామంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు బాధ్యతారాహిత్యంగా ఉండడం వల్లనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన అన్నారు. విద్యార్థులకు ఒక నిమిషం నిబంధనలు పెట్టి ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం, పేపర్ లీకేజీల విషయంలో ఎందుకు మౌనంగా ఉంటుందో,పౌర సమాజానికి తెలుపాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఒకప్పుడు రైలు ప్రమాదం జరిగితే, నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసారని, కానీ నేటి పాలకులకు నైతిక బాధ్యతే లేకుండా పోయిందన్నారు. ఈ సమావేశం విద్యావంతుల వేదిక నాయకులు కాచరాజు జయప్రకాష్, ఎస్.ముత్తిరెడ్డి, ఆవుల వినోద్ కుమార్, కొడారి వెంకటేష్ ,అక్కెనపల్లి నర్సింహ్మారావు పాల్గొన్నారు.

బిక్షపతి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని అమ్మనబోలు గ్రామంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల బిక్షపతి ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ బిక్షపతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు .ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - భువనగిరి

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో భువనగిరి రహదారి బంగ్లాలో లో జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ మంగళవారం పల్లె పల్లె ఇంటింటికి బీజేపీఅనే పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట నాయకులు జిల్లా ఇన్‌చార్జ్ ఆనంద్ గౌడ్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గ పతి లక్ష్మీనారాయణ గౌడ్, భిక్షమాచారి రత్నపురం శ్రీశైలం, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు తుమ్మల నగేష్, కట్ట మోజు ఉషాకిరన్ ,విక్రమ్, మల్లబోయిన మల్లేష్ పాల్గొన్నారు.

తిమ్మాపురం భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న బి ఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు వల్దాస్ రాజు, జిన్నా బాలరాజు, పిన్నం దశరథ, జయ, దేవేందర్, శ్రీరాములు, శ్రీను, ఈశ్వరయ్య, ఆగాచారి, మంగ, రేణుక, సుకన్య సుగుణ, బాలకృష్ణ, శేఖర్, నరసింహులు, సోమయ్య కలమ్మ వరమ్మ రమేష్, కృష్ణ, విగ్నేష్, చంద్రకళ, రమణ, ఏక్బాల్ పాల్గొన్నారు.

ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ కోసం వినతి

నకిరేకల్:ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో రైతులకు లక్ష రుణమాఫీ చేయాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా నాయకులు ఎం వెంకటేశ్వర్లు, బి నరసింహ, బి జానీ ,సూరారపు ఉదయ్, బొంగరాల నరసింహ పాల్గొన్నారు.

దేశానికి కేసీఆర్ నాయకత్వం అవసరం

- కేసీఆర్ రావాలని ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారు
- ప్రజలు ఆశీర్వదిస్తే మళ్లీ సేవ చేసుకుంటా
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి
- రాబోయే కాలమంతా మహిళలదే- మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు
- చిన్న చిన్న పొరపుచ్చాలను సరిచేసుకోవాలి-యాదవ రెడ్డి ఎమ్మెల్సీ



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

దేశానికి కేసీఆర్ నాయకత్వం అవసరమని,. ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలన్నారు. గతంతో పోల్చుకుంటే తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో నూ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. భూగర్భ జలాలు పెంచడానికి ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నం చేసింది. సబ్బండవర్ణాలను ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. సెట్విన్ ద్వారా యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి కోర్సులను విజయవంతంగా 6 బ్యాచ్‌లను కంప్లీట్ చేసి సర్టిఫికెట్లను అందజేశామన్నారు. 50శాతం గొర్రెల పంపిణీ గ్రామాలలో ఈ రెండు నెలల్లోనే పూర్తి చేస్తామని తెలిపారు. యూనిట్ కు ఒక లక్ష 25 వేల నుండి 1,50,000కు గొర్రెల పంపిణీ పరిమితిని పెంచామని తెలిపారు. పట్టణంలో ప్రధాన రహదారికి వీధి రోడ్లను రాంపుల నిర్మాణం ద్వారా అనుసంధానం త్వరగా పూర్తి చేస్తామన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ రాబోయే కాలం అంతా మహిళదే ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మళ్ళీ ఎమ్మెల్యేగా పదవి చేపట్టాలని ఆకాంక్షించారు. ఆత్మీయ సమ్మేళనం ప్రేమతో కూడిన సమ్మేళనం రైతుబంధు పథకం భారతదేశం లో ఏ రాష్ట్రంలో లేదు రైతుల కోసం ఎకరాకు 10000 ఇచ్చే ప్రభుత్వం దేశంలోనే లేదు, రైతు బీమా ఐదు లక్షల అందిస్తున్న రాష్ట్రం కూడా ఒక తెలంగాణనే, ప్రతి గ్రామానికి మంచినీళ్లు అందిస్తున్న రాష్ట్రం కూడా తెలంగాణనే, దళిత బంధు ద్వారా దళితులకు పెట్టుబడి సాయం అందజేసి దళితులను వ్యవస్థాపకులుగా, యాదాద్రిని ఇంద్రలోకంగా మార్చింది కేసిఆర్ అని తెలిపారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర సరుకులు పెంచిన పేదవాడి నడ్డి కేంద్ర ప్రభుత్వం విరుస్తుందని, మతచిచ్చుతో రాజ్యమేలుతుందని, లక్షల కోట్లు మాఫీ చేసి పెట్టుబడిదారులకు కాపు కాస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని నిప్పులు చెరిగారు. యాదవ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనం ద్వారా చిన్నచిన్న పొరపొచ్చాలను సరిచేసుకోవాలి సూచించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర నాయకులపై మంత్రులపై ఈ డి దాడులకు పాల్పడుతూ బెదిరింపు చర్యలు చేపడుతుంది. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను చూసి ఇతర రాష్ట్రాల ప్రజలు ఆయా ప్రభుత్వాల ముందు ధర్నాలు చేస్తున్నాయి అన్నారు ఈ కార్యక్రమంలో బడుగుల లింగయ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మెన్ రామ్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమీరు రవీందర్ గౌడ్, మండల అధ్యక్షుడు కర్ర వెంకటయ్య, జడ్పిటిసి దొరకరు అనురాధ, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, పట్టణ సెక్రెటరీ జనరల్ నరహరి, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్షలు నిర్వహించాలి

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ దేవసేన ల తో కలిసి విద్యాశాఖ మంత్రి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల 95 వేల మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పిల్లలు మొదటిసారిగా బోర్డు ఎగ్జామ్స్ రాస్తున్నారని, చిన్నారులను గందరగోళ పరిస్థితులకు గురి చేయడానికి ఎవరు ప్రయత్నించినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరుగుతుందని అన్నారు.పరీక్షా కేంద్రాల్లో కి సెల్ ఫోన్ లు అనుమతించడం లేదని, పరీక్ష కేంద్రం 100 మీటర్ల పరిధి లో 144 సెక్షన్ విధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు,ఎం.పి.డి. ఓ.లు, తహశీల్దార్లు ఇతర అధికారులు పరీక్షా కేంద్రాలు తనిఖీ చేస్తున్నారని వివరించారు. తహశీల్దార్, ఎంపీడీవోలను, పోలీసు అధికారులను సమన్వయపరుస్తూ నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎస్.పి.అపూర్వ రావు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు,రూట్ వారీగా మొబైల్ పార్టీలు ఏర్పాటు చేసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని,పరీక్షా కేంద్రాల వద్ద గుమి కూడకుండ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లు ఖుషబ్బ గుప్తా, భాస్కర్ రావు,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్ష పతి,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకుమెరుగైన వైద్యం అందించాలి

- ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య కుటుంబ సభ్యుల శాఖ కమిషనర్ శ్వేతా మహంతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోగులను వైద్యులే పరిరక్షించాలని, రోగుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి మెరుగైన సేవలు అందించాలన్నారు. మాత, శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అమలవుతున్న గర్భిణీల సేవలతో పాటు ప్రసూతి సేవల కై నేరుగా వచ్చిన గర్భిణీ స్త్రీ కందికట్ల ధనలక్ష్మి తో మాట్లాడారు. ఆమెకు అందించిన సేవలు, పరీక్షల వివరాలు స్కానింగ్ రిపోర్టుల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. డెలివరీ అయిన మహిళలకు విధిగా కేసీఆర్ కిట్టును అందజేయాలని ఆమె సూచించారు. లేబర్ వార్డును డాక్టర్లతో కలిసి పరిశీలించారు. ఆరోగ్య మహిళా సేవల కింద వైద్య పరీక్షలు వివరాలను, అలాగే సాధారణ రోజులలో ఓపి ఎలా ఉన్నది ప్రస్తుతం ఎలా ఉందని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. థైరాయిడ్, క్యాన్సర్ రోగులకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలుసుకున్నారు. రిసెప్షన్, రిజిస్ట్రేషన్, గైనిక్ ఓపి, కేసిఆర్ కిట్ స్టోర్ రూమ్, ల్యాబ్, మొదలగునవి పరిశీలించారు.అంతకుముందు నకిరేకల్ ఆసుపత్రిని తనిఖీ చేశారు.అదేవిధంగా పట్టణం లోని మాన్యం చెల్క అర్బన్ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కుషబ్బ గుప్తా, డిఎంఅండ్ హెచ్ ఓ కొండల్ రావు, డిసిహెచ్ఎస్ మాతృ, హాస్పిటల్ సూపరి0టెండెంట్ లచ్చు నాయక్, కమిషనర్ కార్యాలయం నుండి జేడీ పద్మజా, ప్రోగ్రాం ఆఫీసర్ అరుణ్, ఆరోగ్య మహిళా స్టేట్ కోఆర్డినేటర్ జగన్నాథ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.